క్లుప్తంగా

ప్రమాదాలపై పిల్లలకు తెలియజేయాలి

టెక్కలి రూరల్: రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా పిల్లలను తల్లిదండ్రులే అప్రమత్తం చేయాలని టెక్కలి ఎస్సై ఎల్.రామకృష్ణ అన్నారు. టెక్కలిలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సాయియశ్వంత్ అనే యువకుడు దుర్మరణం చెందాడు. ఈ నేపథ్యంలో ఆయన శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఇటీవల కాలంలో ద్విచక్ర వాహనాల ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయన్నారు. వీటిలో ఎక్కువ సీసీ గల వాహనాలే ఎక్కువ ప్రమాదాలకు గురవుతున్నాయని చెప్పారు. అధిక సీసీ సీసీ ఉన్న వాహనం, స్పోర్ట్స్ బైక్‌లు పిల్లలకు ఇవ్వకుండా తల్లిదండ్రులు చూసుకోవాలని సూచించారు.

రామకృష్ణ పరమహంస బోధనలతో ముక్తిమార్గం



భక్త సమ్మేళనంలో హితబోధ చేస్తున్న స్వామీజీలు

టెక్కలి: స్వామి రామకృష్ణ పరమహంస బోధనలతో ముక్తిమార్గం లభిస్తుందని రామకృష్ణ సేవా సమితికి చెందిన స్వామిజీలు అనుపమానందాజీ, శితికంఠానందాజీ, పురుషానందాజీ మహారాజ్ తదితరులు హితబోధ చేశారు. టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో రెండు రోజులుగా జరుగుతున్న భక్త సమ్మేళనంలో భాగంగా శనివారం పలు ఆధ్యాత్మిక సందేశాలను వివరించారు. ఈ సందర్భంగా రామకృష్ణ పరమహంస భోధనలు, శారదాదేవి నేర్పిన సాధనా విధానాలు, వివేకానందుని సూక్తులను వివరించారు. కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి రామకృష్ణ పరమహంస సేవా సమితి సభ్యులు హాజరయ్యారు.

భక్తి శ్రద్ధలతో వేంకటేశ్వర స్వామికి పూజలు



పూజలందుకున్న స్వామివారు

ఇచ్ఛాపురం రూరల్: బొడ్డభాళీలో కొలువైన కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయానికి కార్తీక మాసం చివరి శనివారం సందర్భంగా భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా స్వామి వారికి మంగళ హారతులు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఆలయ కమిటీ అన్నప్రసాదాన్ని వితరణ చేసింది.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కవిటి: బొరివంక సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని ఫీడర్ గ్రామాలకు ఆదివారం ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్టు కవిటి ట్రాన్స్‌కో ఏఈ ఎం.నేతాజీ తెలిపారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. 33/11 కేవీ విద్యుత్ లైన్ పరిధిలో మెయింటినెన్స్ పనులు చేసేందుకు వీలుగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సరఫరాను నిలిపివేస్తామని.. వినియోగదారులు గమనించి సహకరించాలి కోరారు.

కంచిలి: మండల కేంద్రం కంచిలి, మకం సరియాపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో ఆదివారం ఉదయం ఎనిమిది మధ్యాహ్నం మూడు గంటల వరకు సరఫరాను నిలిపి వేస్తున్నట్టు ఈఈ జీ.ప్రసాద్ తెలిపారు. విద్యుత్ లైన్ల మరమ్మతులు, స్తంభాలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే పనులు చేపడతామన్నారు.

'ఉపాధి' లక్ష్యాల్ని సాధించండి



ఎమ్మెల్సీ రామారావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న శ్రీనివాసరెడ్డి

కవిటి: ఇచ్ఛాపురం క్లస్టర్ పరిధిలోని ఆరు మండలాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లక్ష్యాల్ని శతశాతం సాధించి వేతనదారులకు భరోసా కల్పించాలని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. కొత్తపుట్టుగలోని ఆయన నివాసంలో డీఎల్‌డీఓగా పదోన్నతి పొందిన తర్వాత ఉపాధిహామీ పథకం క్లస్టర్ ఏపీడీగా బాధ్యతలు స్వీకరించిన చల్లా శ్రీనివాసరెడ్డి మర్యాద పూర్వకంగా ఎమ్మెల్సీ రామారావును శనివారం కలిశారు. వేతనదారులకు సక్రమంగా వేతనాలు అందేలా చూడాలని సూచించారు.

విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

నందిగాం: నందిగాం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో చదువుతున్న 27 మంది పేద విద్యార్థులకు టెక్కలికి చెందిన అభయం యువజన సేవా సంఘం సభ్యులు గణితం మెటీరియల్, పెన్నులను శనివారం పంపిణీ చేశారు. పేద విద్యార్థులకు తమ సంఘం అండగా ఉంటుందని అధ్యక్షుడు దేవాది శ్రీనివాసరావు తెలిపారు. సభ్యులు సింహాచలం, రమేష్, గోవిందరావు, హరిత, అధ్యాపకులు వెంకటరావు, భారతి, జనార్దనరావు ఉన్నారు.

రాజీయే రాజమార్గం

- కేసుల రాజీకి లోక్ అదాలత్ చక్కనైన వేదిక
- పలాస జూనియర్ సివిల్ కోర్టు జడ్జి చక్రవర్తి



కాశీబుగ్గ: మాట్లాడుతున్న జడ్జి మల్లా చక్రవర్తి

కాశీబుగ్గ: రాజీయే రాజమార్గమని పలాస జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మల్లా చక్రవర్తి అన్నారు. రాజీపడదలచిన కేసులు రాజీ చేసుకునేందుకు లోక్ అదాలత్ చక్కనైన వేదిక అన్నారు. సుప్రీమ్ కోర్టు, హైకోర్టు ఆదేశాల మేరకు పలాస జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయమూర్తి చక్రవర్తి ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్‌ను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నచిన్న తగాదాలతో పంతాలకు పోయి కేసులు నమోదు చేసుకొని కోర్టులు చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బును వృథా చేసుకోవడం సరికాదన్నారు. రాజీ పడదగిన కేసులు పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న లోక్ అదాలత్‌లను కక్షిదారులు వినియోగించు కోవాలన్నారు. కాగా లోక్ అదాలత్‌లో 275 కేసులను పరిష్కరించారు. చెక్ బౌన్స్ కేసులకు సంబంధించి 28,24,325 రూపాయలు రికవరీ చేశారు. అలాగే ఐపీసీ అడ్మిషన్ కేసులలో రూ.64,780, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో రూ.17,800, జూదం కేసులో 2,380 రూపాయలు జరిమానా విధించినట్టు కోర్టు సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.విశ్వేశ్వరరావు, పిండి వెంకటరావు, జాయింట్ సెక్రటరీ జి.ఎం.ఎస్.అనీల్‌రాజ్, ట్రెజరర్ రవికుమార్, న్యాయవాదులు బెండి కాళిదాస్, ప్రభాకర్, సూపరింటెండెంట్ పాణిగ్రాహి, కోర్టు సిబ్బంది గోవింద్, సంజీవరావు, కోర్టు కానిస్టేబుల్ నారాయణరావు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 321 కేసుల పరిష్కారం

సోంపేట: సోంపేట కోర్టుల సముదాయంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 321 కేసులు పరిష్కారమైనట్టు సీనియర్ సివిల్ న్యాయమూర్తి జె.శ్రీనివాసరావు తెలిపారు. రాజీతో ఇరువర్గాలకు మేలు చేకూరుతుందని, లోక్ అదాలత్‌లను వినియోగించుకుని కేసులు పరిష్కారం చేసుకోవాలని సూచించారు. జూనియర్ సివిల్ న్యాయమూర్తి ఎ.రాము, న్యాయవాదులు డి.ఉషారాణి, కె.వి.వి.ప్రసాద్ పాల్గొన్నారు.

కోటబొమ్మాళిలో 551 కేసులు రాజీ

కోటబొమ్మాళి: స్థానిక కోర్టులో నరసన్నపేట జూనియర్ సివిల్ జడ్జి సి.హరిప్రియ ఆధ్వర్యంలో జరిగిన లోక్‌అదాలత్‌లో 551 కేసులు రాజీ అయ్యాయి. ఇందులో సివిల్–1, ప్రీ లిటిగేషన్–1, క్రిమినల్ అపరాధ రుసుం కేసులు వంద, క్రిమినల్ రాజీ ద్వారా 21, పెట్టీ కేసులు 428 రాజీ అయినట్టు సివిల్ జడ్జి హరిప్రియ తెలిపారు. ఏపీపీ డి.హరిప్రియ, ఏజీపీ ఎస్.తిరుపతి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.నరసింహమూర్తి, ప్రతినిధులు ఎల్.శ్రీనివాసులు, పి.అర్జునరావు, వెలమల అప్పలనాయుడు, పల్లి వాసుదేవరావు, పూజారి వాసుదేవరావు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురంలో 326 కేసులు..

ఇచ్ఛాపురం: లోక్ అదాలత్ ద్వారా పెండింగ్‌లో ఉన్న కేసులకు సత్వరమే పరిష్కారమవుతాయని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి పి.పరేష్‌కుమార్ అన్నారు. కోర్టు ఆవరణలో నిర్వహించిన లోక్‌అదాలత్‌లో 326 కేసులను పరిష్కరించామన్నారు.



టెక్కలి: లోక్ అదాలత్ నిర్వహిస్తున్న జడ్జీలు

వివిధ కేసుల్లో జరిమానాగా రూ. 15,88,065 వసూలైనట్లు కోర్టు సిబ్బంది తెలిపారు.

టెక్కలిలో 271 కేసులు..

టెక్కలి: టెక్కలి కోర్టు సముదాయంలో నిర్వహించిన లోక్ అదాలత్‌లో 271 కేసులు పరిష్కారమయ్యాయి. ఇన్‌చార్జి సీనియర్ సివిల్ జడ్జి జె.శ్రీనివాసరావు, జూనియర్ సివిల్ జడ్జి ఎస్‌హెచ్‌ఆర్ తేజా చక్రవర్తి మల్ల నేతృత్వంలో వేర్వేరుగా నిర్వహించిన అదాలత్‌లో క్రిమినల్ కేసులు 266, సివిల్ 4, పీఎల్‌సీ– ఒక కేసు పరిష్కరించడం ద్వారా రూ.39,35,080 సెటిల్‌మెంట్ చేసినట్లు కోర్టు సిబ్బంది తెలిపారు. అదాలత్ సభ్యులు బి.గౌరీపతి, కె.వెంకట్రావు, బి.శ్రీనివాసరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.వివేకానంద, సభ్యులు కె.వెంకట్రావు, పి.బాబురావు, ధర్మరాజు, పి.చంద్రుడు, ఎస్.రమణారావు, పి.ఆనంద్, డి.ధర్మారావు, పి.సాయిరాజు, పి.బాలకృష్ణ ఉన్నారు.



సోంపేట: అదాలత్ నిర్వహిస్తున్న సీనియర్ సివిల్ న్యాయమూర్తి శ్రీనివాసరావు



కోటబొమ్మాళి: అదాలత్ నిర్వహిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి హరిప్రియ



ఇచ్ఛాపురం: అదాలత్ నిర్వహిస్తున్న జడ్జి పరేష్‌కుమార్

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

- ఎమ్మెల్సీ నర్తు రామారావు
- ఉత్సాహంగా అంతర్ పాఠశాలల క్రీడా పోటీలు



జెండా ఊపి పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు, చామంతి దంపతులు



విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తూ..

కంచిలి: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. మకం సరియాపల్లి గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్ మైదానంలో జోనల్‌స్థాయి 76వ అంతర్ పాఠశాలల క్రీడా పోటీలను జెండా ఊపి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి విద్యార్థులే రేపటి సమాజంలో దేశ బాధ్యతగల పౌరులుగా ఎదగాలన్నారు. క్రీడల్లో రాణిస్తే జాతీయస్థాయిలో గుర్తింపు వస్తోందన్నారు. క్రీడాపోటీల్లో పది మండలాలకు చెందిన వివిధ పాఠశాలల నుంచి విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. బాలుర, బాలికలకు జూనియర్, సీనియర్ విభాగాల్లో పోటీలు జరిగాయి. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్.శివప్రసాద్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, స్థానిక సర్పంచ్ కొణపల సురేష్, ఆర్‌బీకే చైర్మన్ లడ్డు కేశవపాత్రో, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత ఇప్పిలి కృష్ణారావు, ఎంఈవోలు ఎస్.శివరాం ప్రసాద్, కె.చిట్టిబాబు పాల్గొన్నారు.

విజేతల వివరాలు..

సీనియర్ విభాగం అథ్లెటిక్స్.. 100 మీటర్ల పరుగు పందెంలో వరుస మూడు స్థానాల్లో ఎం.కృపాసింధు (జెడ్పీహెచ్‌ఎస్ నగరంపల్లి), డి.గిరిష్‌కుమార్ (జెడ్పీహెచ్‌ఎస్ కాశీబుగ్గ), బి.మురళి(జెడ్పీహెచ్‌ఎస్ నగరంపల్లి), 400 మీటర్ల పరుగు పందెంలో వై.గోపి (జెడ్పీహెచ్‌ఎస్ డొంకూరు), జె.ఎలిష (జెడ్పీహెచ్‌ఎస్ బొరివంక), పి.మనోజ్ (జెడ్పీహెచ్‌ఎస్ కాశీబుగ్గ), 800 మీటర్లలో డి.కల్యాణ్ (జెడ్పీహెచ్‌ఎస్ గోవిందపురం), వై.గోపి (జెడ్పీహెచ్‌ఎస్ డొంకూరు), జె.ప్రవీణ్‌కుమార్ (జీహెచ్‌ఎస్ పలాస), 1500 మీటర్లలో డి.కార్తీక్ (జెడ్పీహెచ్‌ఎస్ గోవిందపురం), డి.కల్యాణ్(జెడ్పీహెచ్‌ఎస్ గోవిందపురం), ఎం.ప్రభాస్ (జెడ్పీహెచ్‌ఎస్ గొనకపాడు), మూడు వేల మీటర్లలో డి.కార్తీక్ (జెడ్పీహెచ్‌ఎస్ గోవిందపురం), ఎస్.కేశవరావు (జెడ్పీహెచ్‌ఎస్ బ్రాహ్మణతర్లా), ఎం.ప్రభాస్ (జెడ్పీహెచ్‌ఎస్ గొనకపాడు) విజేతలుగా నిలిచారు. అలాగే లాంగ్ జంప్‌లో మొదటి మూడు స్థానాల్లో ఎం.కృపాసింధు(జెడ్పీహెచ్‌ఎస్ నగరంపల్లి), ఎం.కిరణ్ (జెడ్పీహెచ్‌ఎస్ పురుషోత్తపురం), బి.మురళి (జెడ్పీహెచ్‌ఎస్ నగరంపల్లి), డిస్కస్ త్రోలో.. పి.సాయికిరణ్ (జెడ్పీహెచ్‌ఎస్ మకరాంపురం), కె.కార్తీక్ (జెడ్పీహెచ్‌ఎస్ గోవిందపురం), ఎం.శ్రీను (జెడ్పీహెచ్‌ఎస్ లోహరిబంద) విజేతలుగా నిలిచారు. షాట్‌పుట్ లో.. పి.కిరణ్ (జెడ్పీహెచ్‌ఎస్ మకరాంపురం), బి.శివ(జెడ్పీహెచ్‌ఎస్ నగరంపల్లి), కె.మదన్(జీహెచ్‌ఎస్ ఇచ్ఛాపురం), జావిలింగ్‌త్రో పోటీల్లో బి.బాలక్రిష్ట (జెడ్పీహెచ్‌ఎస్ నగరంపల్లి), ఎం.మన్మథ (జీహెచ్‌ఎస్ ఇచ్ఛాపురం), జి.లింగ (జెడ్పీహెచ్‌ఎస్ గోవిందపురం) విజేతలుగా నిలిచారు.

జూనియర్స్ విభాగంలో..

షాట్‌పుట్‌లో ఎం.రవి (జీటీడబ్ల్యూఏహెచ్‌ఎస్ కిల్లోయి), ఎం.ఆనంద ప్రధాన్ (జెడ్పీహెచ్‌ఎస్ పెద్దశ్రీరాంపురం), ఆనందనాయక్ (జెడ్పీహెచ్‌ఎస్ మందస), డిస్కస్‌త్రోలో ఎం.రవి(జీటీడబ్ల్యూహెచ్‌ఎస్ కిల్లోయి), బి.మణికంఠ (జెడ్పీహెచ్‌ఎస్ ఇచ్ఛాపురం), పి.మధు (జెడ్పీహెచ్‌ఎస్ రాజపురం) గెలుపొందారు. వంద మీటర్ల పరుగు పందెంలో కె.ఆదీప్‌కుమార్(ఏపీఎస్‌డబ్ల్యూఆర్ కంచిలి), వై.యోగి (జెడ్పీహెచ్‌ఎస్ కంచిలి), టి.శ్రీనివాస్ (జెడ్పీహెచ్‌ఎస్ నగరంపల్లి), 200 మీటర్ల పరుగులో ఎం.రవి (జీటీడబ్ల్యూహెచ్‌ఎస్ కిల్లోయి), బి.ప్రశాంత్ (జెడ్పీహెచ్‌ఎస్ బ్రాహ్మణతర్లా), పి.చందు (జెడ్పీహెచ్‌ఎస్ పెద్దశ్రీరాంపురం) గెలుపొందారు. వీరికి ఎమ్మెల్సీ నర్తు రామారావు చేతులమీదుగా బహుమతులు ప్రదానం చేశారు.

ఉత్సాహంగా క్విజ్ పోటీలు



ఇచ్ఛాపురం: విజేతలతో హెచ్‌ఎం విశ్వనాథం, గణిత ఉపాధ్యాయులు



టెక్కలి: విజేతలకు బహుమతులు అందజేస్తున్న సిక్కోలు గణిత ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు



సోంపేట: విద్యార్థులతో మాట్లాడుతున్న భరత్ నాయక్



మందస: బహుమతులు అందుకుంటున్న కొత్తపల్లి జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు



నందిగాం: విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం: సిక్కోలు గణిత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మండలస్థాయి క్విజ్ పోటీలు ఉత్సాహంగా జరిగాయి. స్థానిక జీహెచ్‌ఎస్ ఆవరణలో జరిగిన పోటీలకు మండలంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల నుంచి 64 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులు విష్ణువర్దన్, యాదం లత, ఎం.లాశ్య జిల్లాస్థాయి పోటీలకు అర్హత సాధించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎస్ హెచ్‌ఎం ఎన్.విశ్వనాధం, ఎస్‌ఎంసీ భీష్మ, పలువురు గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టెక్కలి: సిక్కోలు గణిత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన గణిత క్విజ్‌లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సీనియర్స్ విభాగంలో జెడ్పీహెచ్‌ఎస్ సీతాపురం, చాకిపల్లి, టెక్కలి విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. అలాగే జూనియర్స్ విభాగంలో జెడ్పీహెచ్‌ఎస్ సీతాపురం, టెక్కలి, గరల్స్ హైస్కూల్ టెక్కలి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజయం సాధించారు. ప్రతీ గ్రూప్ నుంచి ముగ్గురిని జిల్లాస్థాయి క్విజ్‌కు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు వెల్లడించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు, శ్రీను, మోహన్‌రావు, కృష్ణకుమారి, చంద్రకళ, నరేష్, ప్రకాశ్‌రావు, పాపారావు, రుషి, శ్రీను, మురళీకృష్ణ, స్వర్ణలత, కాంతి ఉన్నారు.

సోంపేట: విద్యతోనే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చునని పలాస ఆర్డీవో భరత్ నాయక్ విద్యార్థులను సూచించారు. సోంపేట బాలికోన్నత పాఠశాల ఆవరణలో గణిత ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిర్వహిస్తున్న గణిత క్విజ్ పోటీలను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లక్ష్యసాధనకు ఎన్ని అపజయాలు ఎదురైనా విజయం సాధించే వరకూ కఠోర శ్రమ చేయాలన్నారు. ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి పాఠశాల విద్యకీలకమన్నారు. విద్యాశాఖాధికారులు ఎస్.జొరాడు, కృష్ణరాంజు, ఉపాధ్యాయులు దామోదర్, రమణ, వేణుగోపాల్ పాల్గొన్నారు.

మందస: హరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిక్కోలు గణిత ఉపాధ్యాయ వేదిక, ఏపీఎంఎఫ్ ఆధ్వర్యంలో గణిత క్విజ్ పోటీలు జరిగాయి. పోటీల్లో సీనియర్స్ విభాగంలో కొత్తపల్లి విద్యార్థులు ప్రథమస్థానం సాధించారు. ద్వితీయస్థానం మందస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, తృతీయస్థానం హరిపురం, జూనియర్స్ విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాలను జీఆర్‌పురం, అంబుగాం, హరిపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు కైవసం చేసుకున్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. హెచ్‌ఎంలు జి.ఉమారాజ్, జి.కామరాజు, గణిత వేదిక ప్రతినిధులు గవ్వ భీమారావు, వమరవల్లి మురళీ, డి.కృష్ణారావు, సురేష్ చంద్రపండా, సింహాచలపతి, ఎస్.ప్రకాశరావు, వసంతరావు, తిరుపతిరావు, మంజుల, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నందిగాం: నందిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత క్విజ్ పోటీలు జరిగాయి. మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జూనియర్ విభాగంలో మొదటి మూడు స్థానాల్లో లభిదాసుపురం, కాపుతెంబూరు, కణితూరు ఉన్నత పాఠశాలల విద్యార్థులు నిలవగా, సీనియర్ విభాగంలో కాపుతెంబూరు, హరిదాసుపురం, నర్సిపురం ఉన్నత పాఠశాలల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు. విజేతలకు మండల విద్యాశాఖాధికారి జి.నర్సింహులు, స్థానిక హెచ్‌ఎం రాము బహుమతులు అందజేశారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం



కంటిఅద్దాలు అందజేస్తున్న రోటరీ అధ్యక్షుడు శ్రీనివాసరావు

సోంపేట: సోంపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రోటరీ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాస్ పర్యవేక్షణలో సోంపేట ఆరోగ్యవరం కంటి ఆస్పత్రి సౌజన్యంతో శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 600 మందికి కంటి అద్దాలను అందజేశారు. 300 మందికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయిస్తామని రోటరీ ప్రతినిధులు తెలిపారు. వైద్యసేవలు అందజేసిన వైద్యులు గ్రేసి, రామారావు, సౌజన్య, ఎం.లక్ష్మణ్‌లను రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సత్కరించారు. సామాజిక ఆస్పత్రి విశ్రాంత సూపరింటెండెంట్ ఇ.లక్ష్మీనారాయణ, రోటరీ ప్రతినిధులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి కోర్టు జడ్జిగా ప్రసన్నలత



ప్రసన్నలత

కోటబొమ్మాళి: కోటబొమ్మాళి జూనియర్ సివిల్ కోర్టు జడ్జిగా బి.ఎం.ఆర్.ప్రసన్నలత నియామకమయ్యారు. ఈ మేరకు ఆమె శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకూ ఇన్‌చార్జి జడ్జిగా పనిచేసిన నరసన్నపేట జూనియర్ సివిల్ జడ్జి హరిప్రియ నుంచి పసన్నలత బాధ్యతలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఏపీపీ డి.హరిప్రియ, ఏజీపీ ఎస్.తిరుపతి, బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు డి నరసింహమూర్తి ఉన్నారు.

డిజిటల్ గ్రంథాలయానికి విరాళం



విరాళాన్ని అందజేస్తున్న డాక్టర్ శ్రీధర్

కోటబొమ్మాళి: కోటబొమ్మాళి మండలం దంత పంచాయతీలో కొత్తగా నిర్మిస్తున్న వైఎస్సార్ డిజిటల్ గ్రంథాలయం భవనం కోసం శ్రీకాకుళం నగరానికి చెందిన డాక్టర్ దానేటి శ్రీధర్ 50 వేల రూపాయలను విరాళంగా ప్రకటించారు. ఈ మొత్తాన్ని దంత గ్రామానికి శనివారం వెళ్లి సర్పంచ్ గొండు చాందినికి అందజేశారు. కార్యక్రమంలో నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ పీఏ గొండు మురళీ, వైఎస్సార్‌సీపీ నాయకులు వెలమల కుమార్, పంగ లచ్చన్న ఉన్నారు.

పేదలకు హుద్‌హుద్ ఇళ్లను పంపిణీ చేస్తాం

- వైఎస్సార్‌సీపీ టెక్కలి సమన్వయకర్త దువ్వాడ వాణి
- కోటబొమ్మాళిలో 'గడప గడపకు మన ప్రభుత్వం'



బ్రోచర్లను అందజేస్తున్న సమన్వయకర్త దువ్వాడ వాణి

కోటబొమ్మాళి: అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేరువ చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. కోటబొమ్మాళిలో నిర్మించిన 192 హుద్‌హుద్ ఇళ్లను పేదలకు త్వరలో పంపిణీ చేస్తామని వెల్లడించారు. కోటబొమ్మాళి మెయిన్ రోడ్డులో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేశారు. నాలుగున్నరేళ్లలో చేకూరిన లబ్ధిని వివరించి బ్రోచర్లను అందజేశారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. నిరంతరం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో అండగా నిలవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, వైస్ ఎంపీపీలు బోయిన నాగేశ్వరరావు, దుక్క రోజారాణి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నూక సత్యరాజ్, మాజీ ఎంపీపీ సంపతిరావు రాఘవరావు, సర్పంచ్‌లు కాళ్ల సంజీవరావు, దువ్వాడ హైందవి, రాంపాత్రుని శివారెడ్డి, సుంకరి జనార్దనరావు, రెడ్డి లక్ష్మణ, బొడ్డు వెంకటరమణ, తర్ర కామినాయుడు, ఎంపీటీసీ సభ్యులు బొడ్డు చెంచులు, అప్పన్న, జేసీఎస్ మండల ఇన్‌చార్జి గెద్దవలస నాగభూషణరావు, జేసీఎస్ కన్వీనర్లు బమ్మిడి శ్రీనివాస్, అక్కురాడ సురేష్, తోట సింహాచలం, డీలర్ కృష్ణారావు పాల్గొన్నారు.

నిధుల కోసం వినతి



చైర్‌పర్సన్ విజయ, సమన్వయకర్త సాయిరాజ్‌లకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కవిటి: అభివృద్ధి పనుల కోసం జిల్లా పరిషత్ నుంచి నిధులు మంజూరు చేయాలని గొర్లెపాడు పంచాయతీకి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. ఈ మేరకు జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త సాయిరాజ్‌లను బల్లిపుట్టుగలోని వారి నివాసంలో గొర్లెపాడు పంచాయతీకి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు కరగాన వల్లభరావు నేతృత్వంలో పలువురు నాయకులు శనివారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఖాజూరు, గొర్లెపాడు అంగన్‌వాడీ భవనాలు, ఖాజూరులో ఎస్సీ కమ్యూనిటీ భవనం, గొర్లెపాడులో విశ్వబ్రాహ్మణ కులసంఘం భవనాల నిర్మాణానికి రూ.20 లక్షల వ్యయానికి సంబంధించిన ప్రతిపాదనలను అధికారులు సిద్ధం చేశారు. ఆ ప్రతుల్ని చైర్‌పర్సన్ విజయ, సాయిరాజ్‌కు నాయకులు అందజేశారు.

సంక్షిప్తంగా...

పాఠశాలల సందర్శన



రికార్డులను పరిశీలిస్తున్న దాశరథి

వజ్రపుకొత్తూరు రూరల్: విద్యార్థులకు మెలకువలతో కూడిన విద్యా బోధన అందిస్తే విద్యా ప్రమాణాలు మెరుగు పడతాయని మండల విద్యాశాఖాధికారి డి.దాశరథి అన్నారు. సీతాపురం, పెద్దబొడ్డపాడు ప్రాథమిక పాఠశాలను శనవారం సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లల పఠన నైపుణ్యాన్ని పరిశీలించారు. రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. జగనన్న గోరుముద్ద పథకం ద్వారా పిల్లలకు అందజేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. సీఆర్‌పీలు లక్ష్మీనారాయణ, శిరీష ఉన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై దృష్టి

పలాస: ప్రకృతి వ్యవసాయంపై దృష్టిసారించి పంటలు సాగు చేయాలని ఎన్‌ఎఫ్ఎస్‌డీ ఎ.నాగరాజు అన్నారు. టెక్కలిపట్నం యూనిట్‌గా వీరభద్రాపురం గ్రామ రైతు బమ్మిడి భీమారావు వరిక్షేత్రంలో శనివారం పంట కోత ప్రయోగాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రసాయనక వ్యవసాయాన్ని విడిచి ప్రకృతి వ్యవసాయంపై ప్రతి రైతు దృష్టి సారించాలని సూచించారు. పొలం గట్లపై కంది, బంతి పంటలు వేసి అధిక లాభం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు నాగరాజుతో పాటు ఎన్ఎఫ్ నారాయణ పాల్గొన్నారు.

ఒడియా పాఠశాల విద్యార్థులకు సామగ్రి వితరణ

కాశీబుగ్గ: కాశీబుగ్గ ప్రభుత్వ ఒడియా ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థులకు దాతలు పలు సామగ్రి అందజేస్తున్న ఆదర్శంగా నిలిచారు. పలాసకు చెందిన కన్యకాపరమేశ్వరి వైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు మల్లా భాస్కరరావు 41 మంది విద్యార్థులకు రూ.10 వేలు విలువైన భోజనం చేసే 50 పేట్లు, 50 గ్లాసులు, వంద నోటుబుక్‌లు, వంద పెన్నులు, వంద మెండర్‌లు, రబ్బర్‌లు, వంద పండ్లు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సనపల జనార్దనరావు, సచివాలయ అడ్మిన్ మద్దిల సుజాత, సీఆర్‌ఎం ఉపాధ్యాయులు ఉర్నాన అప్పలరాజు, కృష్ణచంద్ర పాత్రో ఉన్నారు.

తీరంలో పోలీసుల పర్యటన

వజ్రపుకొత్తూరు రూరల్: అక్కుపల్లి శివసాగర్ తీరంలో అవాంఛనీయ చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని స్థానిక ఎస్సై మధుసూదన్‌రావు హెచ్చరించారు. అక్కుపల్లి శివసాగర్ తీరంలో శనివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పిక్నిక్ సందడి ప్రారంభమైన నేపథ్యంలో సుదూర ప్రాంతాల నుంచి పర్యాటకులు తీరానికి వస్తున్నారన్నారు. ఈ తరుణంలో యువతులు, మహిళపై ఆకతాయిలు అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. కాగా తీరంలో మద్యం సేవించరాదని, అలాగే ప్రమాద హెచ్చరిక ఉన్నందున పర్యాటకులు సముద్ర లోతట్టు ప్రాంతాల్లో స్నానానికి దిగరాదని సూచించారు. పర్యాటకులను అప్రమత్తం చేశారు. ఎస్సైతో పాటు సిబ్బంది ఉన్నారు.

ఆదర్శ కమ్యూనిస్టు నారాయణస్వామి

పలాస: జీవితాంతం కమ్యూనిస్టుగా జీవించిన మాదాల నారాయణస్వామి ఆదర్శనీయుడని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు వి.మాధవరావు కొనియాడారు. పలాసలోని పార్టీ కార్యాలయంలో శనివారం నారాయణస్వామి వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మద్దిల వినోద్, రామారావు, సోమేసు, ఈశ్వరమ్మ, దానేసు, జుత్తు వీరాస్వామి, జుత్తు కుష్టయ్య, సరస్వతి, బంగ్లా కుమార్ పాల్గొన్నారు.